క్లుప్తంగా

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, టీచర్లు

ఇల్లందకుంట: డెమోక్రెటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) 2023 క్యాలెండర్‌ను నాయకులు, ఉపాధ్యాయులు సోమవారం మండల వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.వేణు, ఎస్.సంపత్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు చేపట్టాలని, పెండింగ్ పీఆర్‌సీ ఏరియర్స్‌ను విడుదల చేయాలని, మెడికల్, ఈఎల్ఎస్ వంటి బిల్లులు జాప్యం లేకుండా విడుదల చేయాలన్నారు. అక్రమ బదిలీలు రద్దు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందకుంట జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జి. సాంబయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం డి.పాన్యానాయక్, ఉపాధ్యాయులు వెంకట్రాజం, శంకర్, వీరస్వామి, నాగరాజు, స్వామి, శంకర్, సత్యనారాయణ, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన


వరి పొలాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్, తాడికల్, చింతగుట్ట గ్రామాల్లో సోమవారం వరిపొలాలను కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వరిలో జింక్‌లోపం, మొగిపురుగు సోకినట్లు గుర్తించామని, జింక్‌లోపం, మొగిలి పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, ఏఈవోలు లక్ష్మిప్రసూన, శైలజ, రైతులు ఉన్నారు.

మంత్రి గంగులను పరామర్శించిన నాయకులు


నివాళి అర్పిస్తున్న నాయకులు


చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం నాయకులు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను సోమవారం పరామర్శించారు. సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ నేతృత్వంలో నాయకులు మంత్రి తండ్రి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. పరామర్శించినవారిలో గంప మదన్‌మోహన్, గంప సంపత్‌కుమార్, కాసర్ల మహేందర్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు గంప వీరయ్య, తోట జగ్గయ్య, కానవేని వెంకటయ్య, శ్రీనివాస్, గాండ్ల కనుకయ్య, గంప అంజయ్య ఉన్నారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్

చొప్పదండి: ప్రభుత్వ పథకాల్లో యువత భాగస్వామ్యం పెరగాలని ఎంపీపీ రవీందర్ అన్నారు. పట్టణంలో నవతరం యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇన్ యూత్ లీడర్‌షిప్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెట్ అనే అంశంపై మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టే పథకాలను వినియోగించుకోవాలని, స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌వైకే జిల్లా కోఆర్డినేటర్ వెంకట రాంబాబు, ప్రిన్సిపాల్ రమేశ్, విష్ణువర్దన్, శ్రీనివాస్, సాయిక్రిష్ణ, శివక్రిష్ణ, అనూష్, సంపత్, సంతోశ్, శ్రవణ్, మల్లేశ్, రాజు, హరీశ్, లక్ష్మీపతి, కోటేశ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



గంగాధర: ఇటీవల బదిలీపై వచ్చి గంగాధర మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరెడ్డిని సోమవారం మండల అంబేడ్కర్ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

గుంతల రోడ్డు.. బాగయ్యేదెన్నడో..?


గుంతలతో అధ్వానంగా సింగాపూర్- ఆముదాలపల్లి రోడ్డు

- వాహనదారులు, ప్రయాణికుల ఇబ్బందులు
- సింగాపూర్ -ఆముదాలపల్లి సింగిల్ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు
- పనులు ప్రారంభించని వైనం

శంకరపట్నం: గుంతల రోడ్డు మరమ్మతుకు ఎప్పుడు మోక్షం లభిస్తుందోనని వాహనదారులు, ప్రయాణికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నాలుగు మండలాలకు ప్రధాన రహదారి, ఆరోడ్డుపై గుంతలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నాయి కానీ మరమ్మతులను పట్టించుకునేవారు కరువయ్యారు. ఆర్అండ్‌బీ పరిధిలోని హుజూరాబాద్ మండలం సింగాపూర్ క్రాస్ నుంచి మండలంలోని ఆముదాలపల్లి క్రాస్ వరకు ప్రతిరోజూ రైతులు, ప్రజలు ద్విచక్ర, ఇతర వాహనాలపై వెళ్తుటారు. మండలంలోని లింగాపూర్, మెట్‌పల్లి, చింతలపల్లి, మొలంగూర్ గ్రామాలకు చెందిన ప్రజలు అవసరాల నిమిత్తం హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక మండలాలకు ఈ రహదారి గుండా ప్రయాణిస్తారు. వివిధ మండలాలను కలుపుతున్న సింగిల్‌రోడ్డు మరమ్మతుపై అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదు. రోడ్డుపై ప్రయాణం వాహనదారులకు నరకాన్ని తలపిస్తోంది. గుంతలను తప్పించబోయి చాలా మంది ప్రమాదం బారినపడుతున్నారు.

ముందుకు సాగని పనులు

సింగాపూర్ క్రాస్- ఆముదాలపల్లి క్రాస్ వరకు ఐదు కిలోమీటర్ల దూరం. అయినా ప్రయాణానికి చాలా సమయం పడుతోంది. గ్రావెల్ వర్క్‌తోపాటు జంగిల్ కటింగ్, సింగిల్‌రోడ్డు మరమ్మతుకు ప్రభుత్వం రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. నిధులు మంజూరుకాగానే ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. అయినప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోవడంలేదు. కల్వర్టుల వద్ద ఏర్పడిన గుంతల కారణంగా ఆటోలు బోల్తా పడి ప్రయాణికులు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. మరోవైపు వాహనదారులు రోడ్డుపై ప్రయాణిస్తే వాహనాలు తరచూ రిపేరుకు గురవుతున్నాయని వాపోతున్నారు. త్వరగా పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

మరమ్మతు చేపట్టాలి



గుంతలు రోడ్డు కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మరమ్మతులు చేపట్టాలి. రోడ్డుపై గుంతల కారణంగా వాహనాలు రిపేరుకు గురవుతున్నాయి. ప్రమాదాల నివారణకు అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలి.

– అంతం రాజిరెడ్డి, లింగాపూర్

పనుల్లో నాణ్యత పాటించాలి



మరమ్మతు పనుల్లో నాణ్యత పాటించాలి. గుంతల రోడ్డుపై సరుకుల లోడ్‌తో వాహనాలు వెళ్లినప్పుడు మరమ్మతులకు గురవుతున్నాయి. రోడ్డు పనులు చేసేటప్పుడు అధికారులు పర్యవేక్షించాలి.

– కిష్టస్వామి, ఆటోడ్రైవర్

త్వరలో పనులు

సింగాపూర్ క్రాస్ నుంచి ఆముదాలపల్లి క్రాస్ వరకు సింగిల్‌రోడ్డు మరమ్మతుకు రూ.1.50 కోట్లు మంజూరయ్యాయి. ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తయింది. త్వరలో రోడ్డు పనులు చేపడుతాం.

– బాపురెడ్డి, డీఈ, ఆర్అండ్‌బీ

ముందస్తు సంక్రాంతి వేడుకలు


బహుమతులు పంపిణీ చేస్తున్న ప్రణవ్


రామడుగులో ముగ్గుల పోటీలు

రామడుగు: మండలంలోని విన్నర్స్, గోపాల్‌రావుపేటలోని శ్రీ ప్రగతి పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, తల్లులు అందమైన ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీల, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌గౌడ్, హెచ్ఎం సంధ్య, కరస్పాండెంట్ రాధాక్రిష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం సింగాపూర్ గ్రామ యూత్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని వివిధ రకాలు ముగ్గుల వేశారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ యూత్ నాయకులు వొడితెల ప్రణవ్ హాజరై మాట్లాడారు. తెలంగాణ పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల సమ్మిరెడ్డి, యూత్ అధ్యక్షుడు మురళీకృష్ణ,నాయకులు రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న సాంబయ్యపల్లి గ్రామస్తులు

చొప్పదండి: మండలంలోని సాంబయ్యపల్లి, వెదురుగట్ట గ్రామాల్లో సోమవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఆయా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాంబయ్యపల్లికి, వెదురుగట్టులో నూతన జీపీల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. రెండు గ్రామాల సర్పంచులు కొత్తపల్లి రామక్రిష్ణ, గుడిపాటి సుచరితా దేవి, బీఆర్ఎస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం కోసం నిధులు మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రజాబ్అలీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూడూరి మల్లేశం, ఎడవెల్లి పాపిరెడ్డి, రెండ్ల మల్లేశం, శ్యాంసుందర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో లాభాలు

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


చొప్పదండి: ఆయిల్ పామ్ మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: ఆయిల్ పామ్ సాగుతో రైతులు లాభాల బాటలో పయనిస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని చాకుంటలో సోమవారం ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే ఏడాదిలో 50 వేల ఎకరాల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ యూత్ నాయకుడు కస్తూరి శ్రీధర్ తండ్రి చనిపోగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, చీకట్ల రాజశేఖర్, వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, లోక రాజేశ్వర్‌రెడ్డి, ఆరెళ్ళి చంద్రశేఖర్‌గౌడ్, కొత్త గంగారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లె వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

రామడుగు: చొప్పదండి నియోజకవర్గంలో రూ.10.20 కోట్లతో 51 పల్లె వైద్యశాలల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. మండలంలోని గుండిలో పల్లె వైద్యశాల భవన నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యశాల కోసం ఎనిమిది గుంటల స్థలం విరాళంగా అందజేసిన రాచూరి రత్నయ్య, డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ విశ్వనాథం, సుధాకర్, నాగమణి, కాశీనాథ్, అంజనేయులు, ప్రవీణ్ కుమార్, గట్టయ్యను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సర్పంచ్ గుండి మానస, ఎంపీటీసీ శ్యాంసుందర్‌గౌడ్, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ


పోటీల్లో సాధించిన మెడల్స్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు

హుజూరాబాద్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబాయి నేషనల్ లెవెల్ ఆర్ట్ పోటీలు సోమవారం నిర్వహించారు. పోటీల్లో 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, కన్సోలేషన్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను హెచ్ ఎం ఆసియా, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి పోటీల్లో రామడుగు విద్యార్థిని ప్రతిభ


ప్రతిభ కనబరిచిన ప్రత్యూషను అభినందిస్తున్న టీచర్లు

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వానరాశి ప్రత్యూష (పదో తరగతి) జిల్లా స్థాయి సాంఘిక శాస్త్రం ప్రతిభాపాటవ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. రాష్ట్ర సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పోటీ నిర్వహించారు. ప్రత్యూషను సోమవారం పాఠశాల హెచ్ఎం హేనాహేరియట్, జిల్లా ఫోరం ప్రధాన కార్యదర్శి అవధూత శ్రీనివాస్, టీచర్లు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం తహసీల్దార్ అంబటి రజితకు వినతిపత్రం ఇచ్చారు. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని, సబ్సిడీ, ఉచిత బియ్యం కొనసాగించాలని, నిత్యావసర వస్తువులు రేషన్ ద్వారా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి సాగర్, గజ్జల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా షేక్‌కు నివాళి


ఫాతిమా షేక్‌కు నివాళి అర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు, ఇతరులు

హుజూరాబాద్: పట్టణంలోని ఉర్దూ భవన్‌లో గ్లోబల్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో సోమవారం దేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హాజరై మాట్లాడారు. జ్యోతిరావు పూలే స్థాపించిన పాఠశాలల్లో సావిత్రిబాయి పూలేతో కలిసి ఫాతిమా షేక్ విద్యా వ్యాప్తిలో ఎంతో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అవమానాలు ఎదుర్కొంటూ మహిళా సాధికారత కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని వివరించిన మహనీయురాలని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గంట మధు, షేక్ అహ్మద్, మిర్జా జియావుల్లా బేగ్, షేక్ బాబా, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

'పది'లో మెరుగైన ఫలితాలు సాధించాలి


పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న వెంకటేశ్

ఇల్లందకుంట: పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సరిగొమ్ముల వెంకటేశ్ అన్నారు. సోమవారం ఇల్లందకుంట, సిరిసేడు, పాతర్లపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని పదో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదిలో 10 జీపీఏ సాధించినవారికి రూ.5,000 ప్రైజ్ మనీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో విడపు శ్రీనివాస్, ఎంపీటీసీ దంసాని విజయకుమార్, ఉపాధ్యాయులు సాంబయ్య, హరీశ్, నవీన్, శ్రీకాంత్, రణధీర్, కృష్ణ, శ్రీకాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబాలకు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న చక్రధర్‌గౌడ్

గంగాధర: అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ అండగా నిలిచారు. మండలంలోని ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన లంక దాసరి సుమన్, చిలుముల శ్రీనివాస్ అనే కౌలు రైతులు ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. విషయాన్ని స్థానిక నాయకుడు దూలం కళ్యాణ్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లాడు. సోమవారం రైతుల కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట నాయకులు జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, వినయ్‌సాగర్, విజేందర్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, రాజు తదతరులు పాల్గొన్నారు.

నాటు యంత్రాలతో తీరిన కూలీల కొరత



కరీంనగర్‌రూరల్: యాసంగి సీజన్ వరినాట్లు ముమ్మరం కావడంతో గ్రామాల్లో మహిళా కూలీల కొరత తీవ్రమైంది. దీంతో పలువురు రైతులు నాటువేసే యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్, చెర్లభూత్కూర్, చామన్‌పల్లి, గోపాల్‌పూర్, నగునూరు, దుర్శేడ్ తదితర గ్రామాల్లో ఈ యంత్రాల వినియోగం పెరిగింది. కూలీలతో నాటు వేయడానికి ఎకరానికి రూ.6 వేల వరకు ఖర్చవుతుండగా యంత్రంతో రూ.5 వేలకే పూర్తవుతోందని పలువురు రైతులు అంటున్నారు.

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


అంబేడ్కర్ కూడలి వద్ద మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్రంలో రవాణా రంగంపై ఆధారపడిన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జీపు జాత ఈ నెల 3న ఖమ్మం జిల్లాలో ప్రారంభం కాగా సోమవారం హుజూరాబాద్‌కు చేరుకుంది. అంబేడ్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమాలపై ఆంక్షలు ఎత్తి వేయాలని, రవాణా రంగంలో 12 లక్షల మంది కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని, ప్రమాదంలో గాయపడిన అంగవైకల్యం, అనారోగ్యం పాలైన ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందడం లేదన్నారు. ఆటో, టాక్సీ, గూడ్స్, రవాణా, స్కూల్ బస్సులు, లారీ, ప్రైవేట్ బస్సుల్లో పనిచేస్తున్న కార్మికులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక స్వయం ఉపాధిని పొందుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. కేరళ తరహా రవాణా రంగ విధానాలను అమలు చేయాలని, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ అధికారుల వేధింపులు ఆపాలని, డ్రైవర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. యాత్రలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి శంకర్, జిల్లా కమిటీ సభ్యులు కదిరే రమేష్, మండల కన్వీనర్ ఎండీ అజ్జు, ప్రతాప శ్రీనివాస్, రత్నాకర్, రాజకుమారి, బండ సురేష్, చేరాలు తదితరులు ఉన్నారు.

'బీజేపీ, కాంగ్రెస్ కుట్రలను ఎండగడతాం'

కరీంనగర్: బీఆర్ఎస్‌ను కరీంనగర్‌లో బలీయమైన శక్తిగా మారుస్తామని, బీజేపీ, కాంగ్రెస్ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. స్థానిక మీసేవ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మేయర్ యాదగిరి సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్‌లో 60 డివిజన్లు ఉండగా 42 డివిజన్లలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టి, ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. త్వరలోనే నగర శాఖకు సంబంధించిన పూర్తి కమిటీలను ప్రకటిస్తామన్నారు. నగర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు దీకొండ కులదీప్ వర్మ, ప్రధాన కార్యదర్శి సాయికుమార్, గంటల రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణలో భాగస్వాములవ్వాలి


బట్ట సంచులు పంపిణీ చేస్తున్న నవీన్‌రావు

గంగాధర: పర్యావరణానికి నష్టం కలిగించే ప్లాస్టిక్ నివారణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మండలంలోని కురిక్యాల సర్పంచ్ మేచినేని నవీన్‌రావు పిలుపునిచ్చారు. ఆరువందల బట్ట సంచులను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. నిత్యావసర సరుకుల కొనుగోలుకు బయటికు వచ్చే సమయంలో బట్ట సంచి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సాధన, వార్డు సభ్యులు చంద్రయ్య, మధు, అతివ ఎన్‌జీవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.